


# మహబూబ్‌నగర్

## నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

శనివారం 18 అక్టోబర్ 2025

పేజీలు : 10





# రైతుల సంక్షేమమే ఏకైక లక్ష్యం

- వసతులు సమృద్ధిగా ఏర్పాటు చేయాలి
- హార్వెస్టర్, ట్రాన్స్పోర్ట్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- మిల్లర్లు రైతుల వరి ధాన్యంలో తాలు పేరుతో తగ్గిస్తే కఠిన చర్యలు ఉంటాయి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



ఈ వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఇబ్బంది లేకుండా సాఫీగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో వానాకాలం 2025- 26 (ఖరీఫ్ ) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ వానకాలం ధాన్యం కొనుగోళ్లలో భాగంగా వ్యవసాయ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార శాఖలు చర్చించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో అవసరం ను బట్టి ఏర్పాటు చేయాలని సూచించారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కౌంటర్ లను ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా నాణత్య ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలి



ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. శుక్రవారం కోయిలకొండ మండలం అనంతపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు.



# మున్సిపల్ లోని అన్ని విభాగాల అధికారులతో సమీక్ష

- వీరన్న పేట లో నీటి స్టోరేజ్ పాయింట్
- 220 కోట్లతో శాశ్వత నీటి ఎద్దడి తీర్చేందుకు టెండర్లు పూర్తి
- గతంలో చేసిన నాసిరకం పనుల వల్లనే నీటి కష్టాలు

## మున్సిపల్ లోని అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

- వీరన్న పేట లో నీటి స్టోరేజ్ పాయింట్
- 220 కోట్లతో శాశ్వత నీటి ఎద్దడి తీర్చేందుకు టెండర్లు పూర్తి
- గతంలో చేసిన నాసిరకం పనుల వల్లనే నీటి కష్టాలు



**మహబూబ్ నగర్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మున్సిపాలిటీ కాలపరిమితి పూర్తి అయిన తరువాత ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి అన్నీ విభాగాలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలతో పోలిస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ చేస్తున్నారని ఆయన చెప్పారు. గతంలో చేసిన నాసిరకం పనుల వల్లనే మిషన్ భగీరథ పైపులైన్లు ఎక్కడిక్కడ పగిలిపోతున్నాయి అని అన్నారు. శాశ్వత నీటి ఎద్దడి తీర్చేందుకు 220 కోట్ల రూపాయల తోటి కొత్త పైపు లైన్ లు వేయించడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. రాబోయే కొన్ని నెలలో పనులను ప్రారంభించి, 12 లేదా 18 నెలలో పూర్తి చేసి నీటి కొరతను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. నగరంలో పెరుగుతున్న జనాభా , నీటి వినియోగం దృష్టిలో ఉంచుకుని 2047 వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం మహబూబ్ నగర్ లో కేవలం ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద మాత్రమే నీటిని నింపే పాయింట్ ఉందని, దానివలన నగర ప్రజలంతా నీటి కోసం కొన్ని సందర్భాల్లో ఇబ్బందులు పడుతున్నారు అని, అందుకే నగరంలో నాలుగు వైపులా నీటి స్టోరేజ్ లను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా ముందుగా వీరన్న పేట ప్రాంతం లో నీటి స్టోరేజ్ పాయింట్ ఒకటి ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని ఆయన చెప్పారు. నగరంలో అత్యవసరమైన పనులకోసం 30 కోట్ల రూపాయలతో ఎస్టిమేషన్ తయారు చేసి, ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో కంటే కూడా ప్రజలకు మెరుగైన సేవ, చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ నాయకులు సిజె బెనహర్, ఖాజా పాషా , అంజద్, ప్రవీణ్ కుమార్, లీడర్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ కు "బీ.ఆర్ ఎస్ పార్టీ" సంపూర్ణ మద్దతు!



**నర్వ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ "కల్వకుంట్ల తారకరామారావు కేటీఆర్"పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ "తొలి శాసనసభ్యులు "శ్రీ" చిట్టెం రాంమోహన్ రెడ్డి" గారి ఆదేశానుసారం శుక్రవారం నారా మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం "బీసీ"లకు 42% రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన విషయం అందరీకి తెలిసిందేలి ప్రజలకు ప్రభుత్వం పై దృష్టి మళ్లించడానికై కావాలని కళేశ్వరం ,ఈ-ఫార్ములా కార్ రేస్,ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలతో ప్రజల దృష్టి మళ్లించినట్టేలి ఇప్పుడు న్యాయస్థానాల పేరుతో "బీసీ" రిజర్వేషన్లను వాయిదా వేస్తున్నారు బీసీ"ల 42% శాతం రిజర్వేషన్ల సాధిందే దిశగా ముందుకు సాగాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేస్తూలి బీసీ సంఘుల" పిలుపుమేరకు నేడు అనగా 18-10-2025 నా జరిగే "తెలంగాణ బంద్" కు నర్వ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూర్తిగా మద్దతు ప్రకటిస్తోంది అని తెలిపారు.. శీనర్వ టిఆర్ఎస్ పార్టీ మండల, టౌన్ నాయకులు,కార్యకర్తలు ఈ-బంద్"లో భాగస్వాములు కావాలని కోరారు

## అమరగిరిలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ చెంచు వరద బాధితులకు ఆర్థిక సహాయం.



**కొల్లాపూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.**లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అందించిన ఎమర్జెన్సీ గ్రాంట్ నిధులనుండి, నాగర్ కర్నూల్ జిల్లా లయన్స్ 320ఎ.ద్వారా,మారుమూల ప్రాంతం అమరగిరిలో చెంచులు ఇటీవలి వర్షాలకు నష్టపోయిన చెంచు కుటుంబాలకు ఆర్థిక సహాయం. దాదాపు రెండు వేల విలువచేసే నిత్యావసర వస్తువులు, బ్లాంకెట్స్, దుస్తులతో కలిగిన రెండు వందల కిట్లును చెంచులకు అందజేశారు జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి. చెంచు కుటుంబాలను పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో, జిల్లా క్యాబినెట్ సలహాదారు పి డి జి రాధాక్రిష్ణ ,జిల్లా ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ పి ఆర్ కె నాగరాజు , క్యాబినెట్ సెక్రటరీ తాళ్ళ అంజయ్య, జిల్లా జి ఎం టి కోఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్, నాగర్ కర్నూల్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, ప్రోగ్రామ్ సమన్వయకర్త,స్థానిక యువకుడు భరత్ యాదవ్ , టీచర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు




**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 17:**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డిఎస్పి కార్యాల యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు డిఎస్పి మొగులయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఆటో డ్రైవర్ తమ్ముళ్లకు నియమ నిబంధనలతో పాటు బాధ్యత రహితంగా నడపాలి అని అన్నారు. అనంతరం ప్రతి ఆటో డ్రైవర్ మరియు యజమాని ఆటోకు సంబంధించిన పత్రాలు ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలి అన్నా రు.అలాగే ప్రయాణికులను ఎక్కువ మోతాదుల్లో తీసుకువెళ్తే కఠినమైన చర్యలు కూడా ఉంటాయి అన్నారు. డ్రంకింగ్ డ్రై,మరియు ట్రాఫిక్ రూల్స్,ప్రతి ఒకరు పాటించాలి అని డి.ఎస్.పి సదస్సులో తెలియపరిచారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలి.





**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండలంలోని పరిధిలోని పుల్గర్ చర్ల కల్వరాల పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు భాను ప్రకాష్ సందర్శించారు.ఈ సందర్భంగా యు.పి.ఎస్ .పుల్గర్ చర్ల పాఠశాలలో 6 7 తరగతుల ఎఫ్ ఎల్ ఎన్ కు సంబంధించిన తెలుగు, ఆంగ్లము, గణితం విద్యార్థుల సమర్థ్యాలను పరిశీలించారు. ఏ సబ్జెక్టులో అయితే వెనకబడి ఉన్నారో అట్టి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి కృషి చేయాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఆ తర్వాత జెడ్పి.హెచ్.ఎస్. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎస్ఏ -1సంగ్రాణాత్మక మూల్యాంకనంపై, రాబోయే వార్షిక పరీక్షల గురించి విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు చిన్నయ్య, సుక్క శేఖర్, రాధాకృష్ణ, బక్కయ్య, మధుసూదన్ గుప్త, ఉపాధ్యాయులు రామకృష్ణ, సురేష్ రాఘవ, కృష్ణవేణి, పూర్ణిమ, శ్రీలత, సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్- గద్వాల కొత్త రైల్వే లైన్ కు సర్వే పూర్తి

- ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ డా. మల్లు రవి
- కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ డివిజన్లోని డోర్నకల్, హైదరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త లైన్ కు సంబంధించిన సర్వే పూర్తయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీని ద్వారా గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి ధర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి పదార్థాల సరఫరాకు ఈ లైను ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డోర్నకల్ స్టేషన్ సికింద్రాబాద్ విజయవాడ లైన్, మర్రిపేట్ దక్షిణ మధ్య రైల్వే లో సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి, సికింద్రాబాద్, డోనా9 సమీపంలోని శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని ఒక ప్రకటనలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రైలు మార్గం యొక్క సుమారు పొడవు 304 కిలోమీటర్లు ఉండబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిర్మాణం పూర్తి సమయం సుమారు ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని ఆయన తెలిపారు. ఈ లైన్ ప్రాంతీయ ప్రాంతాలను చేస్తూ తెలంగాణలోని నైరుతి భాగాన్ని ఈశాన్య ప్రాంతాలను అనుసంధించడంతో తెలంగాణ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ లైన్ సింగరేణి కాలరీస్ ల నుండి కర్ణాటకలోని విద్యుత్ ప్లాంట్లకు, రాయచూర్ టిపిఎస్ ఎమ్మారైస్ టిపిఎస్ లకు మధ్య దూరాన్ని తగ్గిస్తుందన్నారు. వనపర్తి పట్టణ గుండా వెళ్లే ఈ రైలు మార్గం ద్వారా ఈ ప్రాంతం సైతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# తెలంగాణ బంద్ లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలి

: డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ




**మహబూబ్ నగర్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ ను ముందుకు తీసుకెళుతుంటే కొన్ని దుష్టశక్తులు ఆపాలని ప్రయత్నాలు చేస్తున్నాయని డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కోసం నేడు జరిగే తెలంగాణ బంద్ లో జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని కోరారు. ఉదయం నుంచి ఈ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకుడు మైత్రి యాదయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. కాని బీజేపీ ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చడం లేదని ఆరోపించారు. బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని మద్దతు పలకాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే కచ్చితంగా చేసి తీరుతుందన్నారు. ఈ సమావేశంలో డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు సాయిబాబా, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. శు క్రవారం కోయిలకొండ మండలం అనంతపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 10 ఇండ్లు మంజూరు అయినట్లు, వాటి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భీమమ్మతో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు. ఎంత ఖర్చు అవుతుంది తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇల్లు కంప్లీట్ అయిన శివరంజని లబ్ధిదారు ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఎక్కువ ఖర్చు చేయకుండా ప్రభుత్వ డిజైన్ ప్రకారం మంచి గా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను అందజేసి ఇండ్ల నిర్మాణానికి సహకారాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులను లబ్ధిదారులకు అందిస్తామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను అవగాహన కల్పించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కోయిలకొండ కోటను జిల్లా కలెక్టర్ సందర్శించారు. కోట ను పరిశీలించి నిర్మాణం గురించి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఏం.పి.డి.ఓ ధనుంజయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రధమైనది:

డిఇఓ విజయలక్ష్మి



**మల్దకల్ అక్టోబర్17(ప్రజా జ్యోతి డివిజన్):**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు శుక్రవారం కె ఏ జ్యోతి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె కే ఏ జ్యోతిని ఉద్దేశించి మాట్లాడుతూ,37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా విద్యార్థులకు సేవను అందించడం గొప్ప అదృష్టం అని తెలిపారు. పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఈ వృత్తిలో సుదీర్ఘకాలంగా పనిచేసినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ,వారి సేవలను కొనియాడుతూ భావి జీవితాన్ని ఆరోగ్యంగా, అష్టైశ్వర్యాలతో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేష్, సెక్టోరల్ అధికారి అంపయ్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు స్వామి, జీహెచ్ఎంలు బేబీకళ,వకుళ మాళిక,పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,శుభ,భాస్కర్, బలరామ్, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ అడ్డుకున్నది బీజేపీ ప్రభుత్వమే

- బీసీ బందులో పాల్గొందాం.. బిజెపి వైఖరిని ఎండ కడదాం..!
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, రెండు నాలుకల వైఖరి వహించే బీజేపీ నేతల దురుద్దేశం రాష్ట్ర ప్రజలందరికీ దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి ప్రధానమంత్రిని కలిసి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే కోరిన ఎటువంటి స్పందన లేదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పై మంకుపట్టు వీడని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 18న రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న బిసి బంధు నిరసన కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని సుప్రీంకోర్టు తీర్పు రాగానే బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించి ఈ నెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

# మొక్కలను సంరక్షించడంలో మున్సిపల్ అధికారుల విఫలం

- నల్లచెరువు ట్యాంకుబండు, ఇండోర్ స్టేడియంను ఆకస్మిక తనిఖీ
- ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని నల్లచెరువు బండ్ పై సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన సామాగ్రిని, మొక్కలను సంరక్షించడంలో విఫలమయ్యారని మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంకుబండు తో పాటుగా, ఇండోర్ స్టేడియంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నల్లచెరువు ట్యాంక్ బండ్ పై సుందరీకరణ పనుల్లో భాగంగా చేయించిన ఏర్పాట్లను వస్తు సామాగ్రిని స్వయంగా పరిశీలించారు. ట్యాంక్ బండ్ పై సరైన నిర్వహణ లేక కొద్ది కాలం క్రితం నాటిన మొక్కలు కూడా ఎండిపోయి కనిపించడంతో మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన వనపర్తి లైటింగ్ బోర్డు, ఇతర వస్తువులు సైతం పగిలిపోయి కనిపించడంతో వస్తువులను ఏర్పాటు చేయడమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అంటూ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వాటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించాలని, మొక్కలను సైతం తిరిగి నాటించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని కలెక్టర్ ఆదేశించారు. దాంతోపాటుగా ట్యాంక్బండ్ కి ఇరువైపులా ఆర్చితోపాటు గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలస్యం చేయకుండా ఈ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. తిరిగి మొక్కలు నాటిన అనంతరం మొక్కలు పాడవకుండా ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో కలెక్టర్ తన సొంత నిధులతో పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేయించిన వుడెన్ షటిల్ కోర్ట్, జిమ్ సెంటర్ ప్రారంభానికి సిద్ధం అయిన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిమ్ సెంటర్, వుడెన్ షటిల్ కోర్టును కలెక్టర్ పరిశీలించారు. ఆడుకోవడానికి వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అకాడమీ విద్యార్థులకు డైలీ ఒక గంట సమయం ఆడుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు




**గద్వాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):** దీపావళి పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు పోలీస్ సర్కిల్ అధికారి, ఫైర్ అధికారి మరియు మున్సిపాలిటీ అధికారుల దగ్గర ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం ఫైర్ మరియు సర్కిల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు. అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారి పట్ల ఎక్స్ ప్లోజివ్ ఆక్ట్1884 మరియు రూల్స్1933(సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బాణసంచా దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలన్నారు. వాటి వివరాలు:పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును సంబంధిత ఫైర్ మరియు సర్కిల్ పోలీస్ అధికారి కార్యాలయంలో సమర్పించాలి. టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు. జనరద్దీ గల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు,రెండు ఫైర్ ఎక్స్ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలి. టపాసుల దుకాణానికి నిర్దేశిత రుసుము చెల్లించి,విధ్యుత్,ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల ఎన్ ఓ సి అనుమతి తప్పనిసరి. ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి. 200 లీటర్ల వాటర్ బ్యారల్, నాలుగు ఇసుక బకెట్లు,నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణంలో ల్యాంప్‌లు,పెట్రోమ్యాక్స్‌లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి. దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి.

# బిసి బంద్ కు ఎమ్మెల్యే యెన్నం మద్దతు



**మహబూబ్ నగర్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, బిసి బంధువులు శుక్ర వారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు . తెలంగాణ బంద్ కు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు

రైతులు ధాన్యంను దళారులకు విక్రయించి మోసపోవద్దు:మద్దూర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్17:** నారాయణపేట జిల్లా మద్దూర్ తహసిల్దార్ కార్యాలయంలో వానకాలం 2025-26 వరి కొనుగోలు సీజన్‌కు సంబంధించి మద్దూరు మండలంలో కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి అధికారుల మార్గదర్శకాలను సెంటర్ ఇంచార్జీ లకు తెలియజేయడం జరిగింది. మద్దూర్ మండల రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ధమగాన్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ నర్సిములు అన్నారు. శుక్రవారం రోజు మద్దూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో రైతులు వర్షాకాలంలో పండించిన వరి కొనుగోలు కొరకై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2,389, సాధారణ రకానికి చెందిన వడ్లకు రూ. 2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. అక్కడే గన్ని బ్యాగ్స్ పొందగలరని, ధాన్యంలో తేమ శాతం 17% లోపు ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి సెంటర్‌కి తీసుకురావడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందగలరని తెలిపారు. ధాన్యంను దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేష్ గౌడ్,కొత్తపల్లి మండల తహసిల్దార్ జయరాములు, వ్యవసాయ అధికారి రామకృష్ణ,ఐకేపీ ఏపీఎం కృష్ణవేణి, ఏపీవోలు,హార్వెస్టర్ యజమానులు, మరియు కొనుగోలు కేంద్ర ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ఏకైక లక్ష్యం

వసతులు సమృద్ధిగా ఏర్పాటు చేయాలి
హార్వెస్టర్, ట్రాన్స్పోర్ట్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి
కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
మిల్లర్లు రైతుల వరి ధాన్యంలో తాలు పేరుతో తగ్గిస్తే కఠిన చర్యలు ఉంటాయి
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి) రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు జరిగే విధంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి స్థాయిలో ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత శాఖల అధికారులకు శుక్రవారం సూచించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడ సమీపంలో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వానాకాలం 2025%-%26 ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లపై సన్నాహక శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మిల్లర్లు, రైతు సంఘాల నాయకులు, హార్వెస్టర్ యజమానులు, ట్రాన్స్పోర్ట్ యజమానులు, మెట్ల కేంద్రాలు, ఐకెపి కేంద్రాల ఆపరేటర్లు, ప్రాథమిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, కోఆపరేటివ్ శాఖ, లీగల్ మెట్రాలజీ, ట్రాన్స్పోర్ట్ శాఖలు, మార్కెట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల కష్టం వృథా కాకూడదు. వారికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా, వారు అమ్మిన ధాన్యానికి గరిష్ట మద్దతు ధర చెల్లింపులు 48 నుంచి 72 గంటల్లోపు వారి ఖాతాల్లో జమ కావాలి, అని స్పష్టం చేశారు. మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతుల నష్టానికి కారణమయ్యే విధమైన ఆలస్యాలు జరగకుండా చూడాలని సూచించారు. మిల్లర్లు రైతులకు అవరోధాలు సృష్టిస్తే లేదా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఉద్దేశం రైతు సంతోషం, రైతుకు న్యాయం జరగడం. ఎవరైనా దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే సహించము, అని కలెక్టర్ స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, తేమ కొలిచే పరికరాలు, గడ్డి తొలగించే యంత్రాలు, తాత్కాలిక షెడ్లు, వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా కప్పు సౌకర్యం వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలని ఆయన చెప్పారు. వర్షాల కారణంగా ధాన్యం పాడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం తరలింపును ఆన్లైన్ విధానంలో నమోదు చేసి, రైతుల ఖాతాల్లో చెల్లింపులు వెంటనే జరగేలా చూడాలి. పారదర్శకత, సమయపాలన ఈ సీజన్ యొక్క ప్రధాన లక్ష్యాలు కావాల ని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతం సరిగ్గా కొలవడం, ధాన్యం నాణ్యత పర్యవేక్షణ, మిల్లులకు తరలింపుపై డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను ఉపయోగించాలని ఆయన సూచించారు.వరి కోతలు ప్రారంభమైన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు రైతుల అవసరాలకు అనుగుణంగా హార్వెస్టర్లను సమీకరించి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తమ ధాన్యం తరలించడానికి వాహనాల కోసం ఇబ్బంది పడకుండా ట్రాన్స్పోర్ట్ యజమానులు ముందస్తు ప్రణాళికతో వాహనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ ధాన్యం కోసి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వెంటనే మిల్లుకు తరలించే విధంగా సమర్థవంతమైన వ్యవస్థ ఏర్పాటుచేయాలి. ఎక్కడైనా ధాన్యం నిల్వలు పెరగకూడదు, అని ఆయన పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన వెంటనే కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాల పనితీరు, చెల్లింపుల స్థితి, ధాన్యం తరలింపు వివరాలు రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తారు. ఎక్కడైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లేదా రైతులు ఫిర్యాదు చేస్తే, వెంటనే విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాము, అని కలెక్టర్ హెచ్చరించారు. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి ధాన్యం గింజ రైతు కష్టానికి ప్రతీక. రైతు చెమట చిందించి పండించిన ఆ ధాన్యాన్ని గౌరవంగా కొనుగోలు చేసి, అతనికి గౌరవప్రదమైన ధర చెల్లించడం మన బాధ్యత, అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, జిల్లా సహకార అధికారి రఘు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంతరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా డెస్క్ టాప్ ల పంపిణీ



మహబూబ్ నగర్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా సి.ఎస్.ఆర్ కింద గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ డెస్క్టాప్‌లను పంపిణీ చేయడం జరిగింది. శుక్ర వారం అరబిందో ఫార్మా ఫౌండేషన్ (అరబిందో ఫార్మా లిమిటెడ్ యొక్క దాతృత్వ విభాగం, అనుబంధ సంస్థలు) మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలకు 20 లక్షల వ్యయంతో 50 కంప్యూటర్ డెస్క్టాప్‌లను పంపిణీ నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్ లో అరబిందో ఫార్మా లిమిటెడ్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ వీ ఎస్ మల్లిఖార్జున్, అరబిందో ఫార్మా లిమిటెడ్ డి జీ ఎం. టి .జనార్ధన్ రెడ్డి లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అంద చేశారు. ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ మౌలిక సదుపాయాలతో బలోపేతం చేయడం మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుపేద గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా కంప్యూటర్ లను అంద చేయడం పట్ల కలెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పరిశ్రమల శాఖ జి.ఎం. యాదయ్య, అరబిందో ఫార్మా పౌండేషన్ అడ్మినిస్ట్రేటర్ పి.కె. ఎన్.వి.గోవర్ధన్ రావు,సి. ఎం.ఓ సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు సంపూర్ణంగా బంద్ ను విజయవంతం చేద్దాం

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం చేపట్టబోయే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్ అన్నారు, బీసీ.ఎస్సీ.ఎస్టీ మైనారిటీల బడుగు బలహీన వర్గాల నాయకులు ముంత మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గ ప్రజల హక్కు 42 శాతం రిజర్వేషన్ మనకు రావాలని మన హక్కు సాధించు కునేందుకు తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమంలో ప్రజలు, పెద్దలు,యువకులు, మహిళలు కలిసి ఒక్కటిగా ముందుకు రావాలన్నారు మన హక్కు మనకు మన భావితరాల కోసం చేసే ఉద్యమం మన బీసీ.ఎస్సీ.ఎస్టీ మైనార్టీల అభివృద్ధి కోసం, రాబోయే తరాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు 42% రిజర్వేషన్ కొరకు ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర బందులో పాల్గొని విజయవంతం చేసేందుకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లావ్యాప్తంగా నేటి బీసీ బందును విజయవంతం చేయండి

బీసీ సంఘాల నేతలు




మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి అక్టోబర్ 17. జిల్లావ్యాప్తంగా నేటి బీసీ బందును విజయవంతం చేయండి అని వివిధ బీసీ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన 42% శాతం అమలు చేయాలని మేమెంతో మాకు అంతా అని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి వివిధ బీసీ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా నేడు జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసి బీసీల సత్తా ఏంటో చూపించుకోవాలని వారు తెలిపారు. బీసీలంతా ఐక్యమత్యం లేకపోవడంతో ఇలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీసీలంతా కలిసికట్టుగా ఉంటే ఇలాంటి సమస్యలు వచ్చేవి కావని వారు తెలిపారు. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యమత్యం ఒకటే మార్గం అని ఐక్యమత్యం లేకపోవడం వలన ఇలాంటి దుస్థితి ఏర్పడుతుందని వివిధ బీసీ సంఘాల నేతలు అన్నారు. బీసీలంతా ఏకమైనప్పుడే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి బంద్ విజయవంతం చేయండి

**బీసీ నేత డా. సాయిబాబా**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 17 /(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి తెలంగాణ బీసీ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బీసీ నేతలు డాక్టర్ సాయిబాబా , బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ , టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సలీం, మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ బీజేపీ నాయకులు రఘువీర్ యాదవ్ ,బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నారాయణపేట ప్రెస్ క్లబ్ లో సమావేశంలో మాట్లాడుతూ పార్టీల అతీతంగా రేపు జరగబోయే బీసీ బంద్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు, ప్రజలందరూ యువకులు ప్రతి ఒక్కరు బీసీ బంద్ కు సహకరించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు బీసీ రిజర్వేషన్లు 42% సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని



దీంట్లో ప్రతి పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు బోయ లక్ష్మణ్ బిసి జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, జిల్లా అధ్యక్షులు సాయికుమార్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి, సోఫీ మజార్ అస్మాన్, మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి బి.నరసింహ, మాస్ లైన్ పార్టీ నాయకులు రఫీ పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ మీద దొంగ

## నాటకాలు ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.

**బీసీలను రోడ్డుకీడ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం.**

**సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి తీరని లోటు.**

**బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. సోమ భాస్కర్ గౌడ్.**




**కొల్లాపూర్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి.** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాటికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ ముఖ్యమంత్రి. బీసీలకు న్యాయబద్ధంగా, చట్టబద్దంగా,రాజ్యాంగ బద్దంగా రావాల్సిన హక్కులను ముఖ్యమంత్రికి అవగాహన లేక బీసీలను నడి రోడ్డుకు ఈడ్చిన ఘనత ప్రభుత్వానికి దక్కింది. అని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్ మాట్లాడారు.బీసీల పెరు చెప్పి ఓట్లు దండుకొని గద్దెనెక్కి బీసీల పేరుతో డ్రామా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ముస్లిం బీసీలు హిందు బీసీలు అంటూ జనగణన చేసి హిందు బీసీ లను విభజించి పాలించి వారిలో వారినే కొట్టుకునేటట్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. అసెంబ్లీ లో బీసీ బిల్లు అంటూ అన్ని పార్టీలతో నేను బిల్లును పాస్ చేశానని,చెప్పుకుంటూ. తెలంగాణ రాష్ట్ర బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. మీకు నిజంగా బీసీలపైన చిత్తశుద్ధి ఉంటే డెడికేషన్ కమిషన్ ను ప్రజల ముందు ఉంచకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమా భాస్కర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గవర్నర్ బీసీ బిల్లు ఆమోదముద్ర లభించకముందే, రాష్ట్రపతి బీసీ బిల్లు ను పాస్ చేయకముందే.బీసీలకు 42% రిజర్వేషన్లు అంటూ స్థానిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఎన్నికలకు రాష్ట్ర ప్రజలను సిద్ధం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. మళ్ళీ దింట్లో లోసగులను అడ్డం పెట్టి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రెడ్డి జాగృతి వ్యక్తుల ద్వారా హై కోర్ట్ లో పిటిషన్ వేయించి బీసీలను నమ్మించడానికి చేసిన ప్రయత్నం. ఎలాగైన హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తుందని ముందే తెలుసు. అనంతరం బీసీ సంఘాలను మభ్య పెట్టడానికి చేసిన కుట్ర అని తెలంగాణ బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్ మాట్లాడారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టువెళ్లారు అక్కడ స్పెషల్ లివ్ పిటిషన్ పేరిట కేసు ఫైల్ చేసి అక్కడి తీర్పు కూడా వ్యతిరేకంగా వస్తదని ముందే పసికట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో బి.సి. రిజర్వేషన్ బిల్లు వ్యతిరేకంగా ఇచ్చారు అని బీసీలను మళ్లీ మభ్య పెట్టాలని చూ స్తున్న రేవంత్ రెడ్డి. బీసీ రిజర్వేషన్ బిల్లు పై మా కాంగ్రెస్ పార్టీ చేయాల్సిన ప్రయత్నం మేము చేస్తున్నాం అని బీసీలను నమ్మించడానికె చేస్తున్న కుట్ర. ఎందుకంటే మా ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకం కాదు రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు చేస్తుంటే బిఆర్ఎస్ బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని బీసీలను నమ్మించడానికి రేవంత్ రెడ్డి చేసిన డ్రామా. ఎందుకంటే బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వంపై ఆరోపణ చేసి చేతులు దులుపుకోవొచ్చు అనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజాక్షేత్రంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలే మిమ్ములను మీ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అన్నది గుర్తుంచుకోండి అని మాట్లాడారు.బీసీలను నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రోబోయే స్థానిక ఎన్నికల్లో బొందపెట్టాలని బీసీలు నిర్ణయించుకున్నారు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అండగా బీసీ చైతన్య వేదిక మీ ముందు ఉన్నది అని మాట్లాడారు. తెలంగాణలో బీసీలను చైతన్యలు వేసి రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బీసీనీ ముఖ్యమంత్రి చేసే బాధ్యత బీసీ చైతన్య వేదిక తీసుకుంటుందని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలకు అండగా నిలిచి బీసీ హక్కులను కాపాడుకుందాం, గ్రామీణ స్థాయిలో బీసీ నాయకులను తయారుచేసి బీసీలను అధిక సంఖ్యలో గెలిపిద్దాం అని. బీసీ చైతన్య వేదిక.ఈనెల 18వ తేదీన బీసీ హక్కుల 42% రిజర్వేషన్ల కోసం బందుకు కొల్లాపూర్ నియోజకవర్గం లో.వ్యాపారులు కాలేజీలు స్కూలు ఆర్టీసీ బస్సులు ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా బందును మీ అంతకు మీరే పాటించాలని సవినయంగా కోరుతున్నాం దీనికి ప్రతి బీసీ నాయకుడుఈ ప్రతి గ్రామం నుంచి ముందుకు రావాలని బీసీ చైతన్య వేదిక ద్వారా పిలుపునివ్వడం జరిగింది.

## గద్వాల జిల్లాకు ఇద్దరు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ల కేటాయింపు



**గద్వాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**టీఎస్పీఎస్సి గ్రూప్-1 లో ఎంపికైన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు జిల్లాకు కేటాయించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.శుక్రవారం ఐడీఓసీ ఛాంబర్ నందు ఇటీవల ప్రకటించిన గ్రూప్ -1ఫలితాల్లో నన్నూరి మనోజ్ కుమార్ రెడ్డి(గ్రూప్-1లో 11వ,ర్యాంక్)మరియు జి.రాజ్ కుమార్(గ్రూప్-1 లో 108వ,ర్యాంక్)ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు గా ఎంపికైన సందర్భంగా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా స్థాయి అన్ని అంశాలను పరిశీలించి, పూర్తి అవగాహన కలిగించుకోవాలని సూచించారు. అలాగే, ప్రజలతో సానుకూల సంబంధాలు నెలకొల్పి,అన్ని సమస్యలు, సవాళ్లను అర్థం చేసుకొని, సమర్థవంతమైన సేవలు అందించాలని సూచనలు చేశారు.నల్లగొండ జిల్లా,మునుగోడు మండలం,గుడపూర్ గ్రామానికి చెందిన నన్నూరి మనోజ్ కుమార్ రెడ్డి టి ఎస్ పి ఎస్ సి గ్రూప్-1 లో 11వ ర్యాంక్ సాధించి, జోగులాంబ గద్వాల్ జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు.అలాగే,రంగా రెడ్డి జిల్లా,మీర్‌పేట్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ జి(గ్రూప్-1 లో 108వ,ర్యాంక్)కూడా గద్వాల్ జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలను శుక్రవారం ప్రారంభించారు.

## బిసి బందుకు సంపూర్ణ మద్దత్తు

- బిసి రిజర్వేషన్లను అడ్డుకున్నది అగ్రకుల వివక్షే
- చీఫ్ జస్టిస్ గవాయ్ మీద దాడి కుల వివక్షే
- ఐపీస్ అధికారి ఆత్మహత్యకు కులమే కారణం
- ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు



**నాగర్ కర్నూల్ (టౌన్): అక్టోబర్ 17ప్రజా జ్యోతి** దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి సంఘటన వెనుక “కులం”దాగి ఉందని ఎస్, ఎస్టీ,బిసి,మైనార్టీ జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాన్ని నిర్మూలించడం ద్వారానే దేశంలో వివక్షలుపోతాయని రాజ్యాంగంలో 50% రిజర్వేషన్ పరిమితి అంశం ఎక్కడా లేకున్నా ఓ ఓ కేసులో జడ్జిలు ఇచ్చిన తీర్పును పదే పదే చెబుతూ,ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని విమర్శించారు.సుప్రీం కోర్ట్ జడ్జి మీద బూటు విసరడం మనుధర్మ శాస్త్రంలో భాగమే అని, హర్యానాలో ఐపీస్ అధికారి పూర్ణ కుమార్ ఆత్మహత్య వెనుక కూడా కుల అణిచివేత స్పష్టంగా వెల్లడి అయ్యిందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవొ 9 ప్రకారం బిసి లకు స్థానిక సంస్థల్లో రెసర్వేషన్ లను 42% ఇవ్వడం మీద రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్టే విధించడానికి కారణం కొందరు మనుధర్మవాదులేనని బిసి లకు 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, బిసి ఉద్యామానికి అండగా ఉంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఫూలే అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బండి విజయ్ కుమార్,శేఖర్,రవికాంత్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు

**-సి పి ఐ కంట్రోల్ కమిటీ సభ్యుడు ఆనంద్ జి**




**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 17ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో శుక్రవారం సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్ జి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలంటూ నేడు (శనివారం) జరిగే రాష్ట్ర బందు పిలుపుమేరకు గ్రామీణ ప్రాంతాలు ఉండే బీసీ సంఘాల సైతం బందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని,భారత కమ్యూనిస్టు పార్టీ కూడా సంపూర్ణ మద్దతు ఇస్తుందని, గ్రామాల్లో ఉండే వ్యాపారస్తులు అఖిలపక్షం సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్నారు. రాష్ట్రంలోని కొన్ని పార్టీలు బీసీలను మోసగిస్తున్నాయని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్న బిసి ఎమ్మెల్యేలు ఎంపీలు అధికారంలో ఉండి ఢిల్లీ సైతం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని, బీసీలకు 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ అనుబంధ సంఘం తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి, జిల్లా అధ్యక్షులు కపిలవాయి గోపి చారి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య, మారేడు శివశంకర్,పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి,నాయకులు పూసల సుధాకర్, చిన్నపాగ శ్రీనివాసులు,వాడాల బాల పీరు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఈ వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఇబ్బంది లేకుండా సాఫీగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో వానాకాలం 2025-26 (ఖరీఫ్ ) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ వానకాలం ధాన్యం కొనుగోళ్లలో భాగంగా వ్యవసాయ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార శాఖలు చర్చించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో అవసరం ను బట్టి ఏర్పాటు చేయాలని సూచించారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కౌంటర్ లను ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా నాణత్య ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. వ్యవసాయ శాఖ ఆరబెట్టి తాలు, మట్టి శుభ్రపరచి నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా గ్రామాల్లో రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. హార్వెస్టర్ యజమానులతో కూడా సమావేశం ఏర్పాటుచేసి వారికి సూచనలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ముందుగానే పౌర సరఫరాల సంస్థ డి.ఎం.తో ఒప్పందం చేసుకుని మిల్లింగ్ సామర్థ్యం మేరకు బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని అన్నారు. మిల్లుల టాగింగ్ ను రైస్ మిల్లర్లతో చర్చించి పక్కాగా చేయాలని, పౌర సరఫరాల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందే కొనుగోలు కేంద్రాలలో ఫ్లెక్సీ, త్రాగు నీరు, టెంట్, విద్యుత్ సౌకర్యం, అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్ లు ఏర్పాటు చేయాలని, గన్ని లు పౌర సరఫరాల సంస్థ సమకూర్చాలని సూచించారు. ట్రాన్స్ పోర్టర్ లు కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీలు ఏర్పాటు చేయాలని, లారీల సమస్య రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుండి కొనుగోలు కేంద్రం లో తూకం వేసి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు కొనుగోలు పత్రం అంద చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ను టాగింగ్ చేసిన మిల్లుకు పంపాలని, ధాన్యం ను దిగుమతి చేసుకోవడం లో రైస్ మిల్లర్ లు జాప్యం చేయవద్దని తెలిపారు. కాగా ఈ సంవత్సరం జిల్లాలో వానకాలం లో 4,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కానుందని వ్యవసాయ శాఖ అంచనా వేయడం జరిగిందని, స్థానిక వినియోగం, విత్తన తయారీ పోను 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ దాన్యానికి క్వీన్తలుకు 2389 /- రూపాయలు, సాధారణ రకానికి2369/- రూపాయలు మరియు సన్న ధాన్యం కు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. నవంబర్ మొదటి వారం లో కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి. ఎన్ .బి.రత్నం, జిల్లా పౌరసరఫరాల సంస్థ డి. ఎం . రవి నాయక్ ,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ డి ఆర్ డి ఓ అదనపు పి.డి.శారద , డి సి ఓ శంకరా చారి, ఆర్టీవో రఘు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా ఆడిట్ అధికారి టైటస్ పాల్, తూనికలు కొలతల శాఖ అధికారి రవీందర్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణి, పౌరసరఫరాల డి.టి.లు, ,ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# డిఎస్పి కార్యాలయాన్ని సందర్శించిన డీఐజీ

ఀస్వాగతం పలికిన డి విజన్ స్థాయి ఎస్సైలు



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట డిఎస్పీ కార్యాలయాన్ని వార్షికోత్సవ తనఖీ లో భాగంగా శుక్రవారం జోగులాంబ రేంజ్ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్ సీఐ కార్యాలయంతో పాటు డీఎస్పీ క కార్యాలయం వద్ద వివిధ కేసుల దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ఎస్ఐల వారి వారి పీఎస్ పరిధిలోని శాంతి భద్రాచల విషయాలపై సమక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల దారులతో ఫ్రెండ్లీ పోలీస్ పద్ధతిలో వ్యవహార శైలి ఉండాలని డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ పేర్కొన్నారు. కేసులను పెండింగ్లో ఉంచకుండా అన్ని కోణాల్లో దర్యాప్తులు నిర్వహించి పరిష్కరించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. అంతకుముందు డిఐజిని డివిజన్ స్థాయి సిఐలు, ఎస్ఐలు అచ్చంపేట పిఎస్ లో స్వాగతం పలికారు. డిఐజి తనఖీ లో డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ నాగరాజు, అమ్రాబాద్ సిఐ శంకర్ డివిజన్ స్థాయి ఎస్ఐలు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని.

**సిపిఎం పార్టీ నాయకుల డిమాండ్.**




**కొల్లాపూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.** బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు అదేవిధంగా సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలి నినాదాలు చేశారు.బిసి బందుకు సంపూర్ణ మద్దతు.సిపిఎం, పెంట్లవెల్లి మండల మండల కేంద్రంలో గ్రంధాలయము పక్కలో సిపిఎం పెంట్లవెల్లి మండల కమిటీ కమిటీ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తూ. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.సిపిఎం మండల నాయకులు హనుమంతు ఎల్ల గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించి గెజిట్ విడుదల చేయాలని నెలల తరబడి ఆలస్యం చేస్తున్న గవర్నర్ కేంద్ర ప్రభుత్వ చేతుల్లో కీలుబొమ్మలాగా మారి బిల్లును అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈరోజు సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ మరియు రాష్ట్ర బృందం కలవడానికి వెళ్తే అక్రమ అరెస్టులు వేసి నిర్బంధం పెట్టారని వెంటనే అరెస్టు చేసిన సిపిఎం నాయకులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. ఎస్ కేశవులు గౌడ్. గంగాధర్. టైలర్ గోపాల్. గోవిందు. పరశురాముడు. తదితరులు పాల్గొన్నారు

# విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని

-డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 17ప్రజా జ్యోతి** విద్యా ప్రమాణాలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణతో కలిసి బెస్ట్ అవైలబుల్ పథకంలో కొనసాగుతున్న బ్రిలియంట్ హైస్కూల్ ను డీఈఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతి పై కొనసాగిస్తున్న బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా చదువుకుంటున్న విద్యార్థుల వివరాలను డీఈఓ రమేష్ కుమార్ పరిశీలించి ఈ పథకం కింద లబ్ధి పొందుతూ చదువుతున్న విద్యార్థులతో డిఈఓ మాట్లాడి యాజమాన్యాలు ఏమైనా ఒత్తిడికి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఒత్తిడి కురిచేస్తే పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని డిఇఓ హెచ్చరించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎస్సీ ఎస్టీ గిరిజన విద్యార్థులు పేద విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించిన వారి పై ఒత్తిడి చేసిన పాఠశాల పై కఠిన చర్యలు ఉంటాయని, విద్యార్థులకు సంక్షేమం,నాణ్యమైన విద్యను



అందించేందుకు యాజనాన్యాలు కృషి చేయాలని అన్నారు. అనంతరం దర్గా ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను,ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు జారీ చేశారు.

# చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి చేసిన మతోన్మాదిని శిక్షించాలి

: దేవని రమేష్ మాదిగ

-చిన్నంబావి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాములు కు వినతి పత్రం అందజేత

**చిన్నంబావి, మండలం అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** దేశంలో అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ అనే మతోన్మాదిని కఠినంగా శిక్షించాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాములు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ పాల్గొన్నారు. ఆయనతో పాటు కాన్షిరాం మాదిగ, ఎస్. శ్రీనివాసులు మాదిగ, చారకొండ బాబు మాదిగ, కే. శివకృష్ణ, నీరడి సహదేవ్, బోరేల్లి స్వాములు, గుంటి శ్రీరాములు సాగర్, వడ్డెమాన్ నరసింహ, తగరం శీను తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ "సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ దళిత సమాజానికి చెందినవారు కావడం వల్లనే ఈ దాడి జరిగింది. గవాయిపై గారి స్థానంలో అగ్రకులానికి చెందిన జడ్జి ఉంటే ఇలాంటి సంఘటన జరిగి ఉండేది కాదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు ఉన్నత స్థానాల్లో ఉండడాన్ని కొన్ని శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని వారు విమర్శించారు. దాడి జరిగిన



పది రోజులు గడిచినా నిందితుడిపై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. "సుప్రీంకోర్టు న్యాయమూర్తి పైనే దాడి జరిగి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, దేశంలోని సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలి" అని వారు ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని, అలాగే ఈ దాడి వెనుక ఉన్న శక్తులను వెలికితీయడానికి రిటైర్డ్ జడ్జితో విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడు అరెస్ట్ అయ్యే వరకు, దళితుల రక్షణ కోసం ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న హైదరాబాదులో లక్షలాది మందితో "దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన" నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

# యువత స్వయంకృషితో ముందుకు పోవాలి

మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**కల్వకుర్తి,అక్టోబర్ 17( ప్రజా జ్యోతి):** యువతకు స్వయం కృషితోనే ముందుకు పోవాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశంలో అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ ను రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో టెంట్ హౌస్ వ్యాపారం ప్రారంభించిన సురేష్ దంపతులను శాలువా కప్పి



సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ నాయకులు పాండు నాయక్ శీను నాయక్ భీమన్ నాయక్ శంకర్ నాయక్ పాండు నాయక్ రాజు నాయక్ మదన్ లాల్ అర్జున్ సేవ్య సక్రు లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన న్యాయవాదిని శిక్షించాలి.



**కొల్లాపూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.** సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ గావాయిపై దాడి చేసిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయము ఎదుట. ఎం ఎస్ పి కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. చీఫ్ జస్టిస్ గావాయిపై న్యాయవాది రాజేష్ కిషోర్ బూటు విసరడాన్ని నిరసించారు. భారత రాజ్యాంగానికి జరిగిన అవమానం అని ఎమ్మార్పీఎస్ ఖండిస్తూ. ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. దాడి చేసిన న్యాయవాదిని భారత లాయర్స్ బార్ అసోసియేషన్ లైసెన్సును రద్దుచేసి. తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేశారు.

## బీసీ రాష్ట్ర ఐక్య వేదిక పోరాటంలో బీసీలు ఏకం.

**కొల్లాపూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ నేత సురేందర్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ బీసీ ఐక్యవేదిక పిలుపు మేరకు పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న.బి.సి సామాజిక వర్గాలు అందరూ రేపు అనగా 18-10-2025 రోజు శనివారము బీసీ సంఘాల నాయకులు యువకులు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరము పాల్గొని మన బీసీల ఐక్యత చాటుతూ బందును విజయవంతం చేయాలని సురేందర్ గౌడు మాట్లాడారు. బిసి. ఐక్యవేదిక పిలుపు మేరకు బీసీ నాయకుల అందరికీ. 42% విద్య, ఉద్యోగం, రాజకీయాల రిజర్వేషన్ గురించి బీసీ రాష్ట్ర ఐక్యవేదిక పోరాటంలో మనమందరము పాలుపంచుకొని రాష్ట్ర బందును విజయవంతం చేయాలని. రేపు ప్రతి ఒక్క బీసీ బిడ్డ బీసీ పెద్దలు ఉదయం 6 -30 నిమిషములకు బందులో పాల్గొని బందును విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం.

## బీసీ 42% రిజర్వేషన్ల రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వి సుధాకర్. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ నాయకుడు తెలుగుదేశం పార్టీ జెండాతో బీసీ బందుకు సంపూర్ణ మద్దతు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి సుధాకర్. తెలంగాణ రాష్ట్రంలో




బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల కొరకు రాష్ట్ర బందు పిలుపుకు తెలంగాణ రాష్ట్ర బీసీ లు రాజకీయాలు పక్కన పెట్టి బీసీలు ఏకమై బందును సంపూర్ణంగా విజయవంతం చేయాలని కోరారు.